

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
ఆదివారం
11-9-1977
THE ANDHRA PATRIKA
Regd No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 64
సంచిక: 161
పుటలు: 8
వెల: 30 పైసలు

కార్యాలయం: హైదరాబాద్, నిజాంబాద్ విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, నందిగామ, వరంగల్, శ్రీకాకుళం.

305063



ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 11 న ప్రారంభోత్సవం చేస్తున్న ఇందిర పార్క్

మార్చితో అయిదవ ప్రణాళిక ముగింపు: ఏప్రిల్ నుండి ఆరు ఏండ్ల ప్రణాళిక ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఐదవ పంచవర్ష ప్రణాళిక అనుకున్నదానికన్నా ఒక ఏడది ముందుగా 1978 మార్చి 31న ముగుస్తుంది. ప్రణాళికా సంఘం ఇవాళ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి అధ్యక్షతన సమావేశమై ఈ విధంగా నిర్ణయించింది.

ఎప్పుటి నీరీ నుంచి ఆరేండ్ల ప్రణాళికను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం నిర్మించాలనే పద్ధతిని అవలంబించేందుకోసమే ఇలా చేయవలసి వచ్చిందని ప్రణాళికా సంఘం నిర్ణయించింది. ఐదవ పంచవర్ష ప్రణాళికను ఒక సంవత్సరం తగ్గించాలని నిర్ణయించడానికి కారణం, వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్తు, కుటీర పరిశ్రమల రంగాలలో తగ్గిన అభిప్రాయాలను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిశ్చయమే అని తెలుస్తోంది.

నిరంతర ప్రణాళికస్వరూపం, 1962లో చైనా దురాక్రమణ జరిగినపుడు మొట్టమొదటిసారిగా దేశరక్షణ ప్రణాళికలో ప్రవేశపెట్టబడింది. ఇప్పుడు భవిష్యత్ పంచవర్ష ప్రణాళికలకు విస్తరించబడింది.

ఈ నిరంతర ప్రణాళిక ప్రకారము ఏదివరకటి వలెనే పంచవర్ష ప్రణాళిక రూపొందించబడుతుంది. అయితే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సమీక్షించబడి పాడిగింపబడుతూ వుంటుంది. ఇందువల్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలో సర్దుబాటు చేయటం వీలవుతుంది.

1979 లో ముగిసే ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక ఒక సంవత్సరం ముందుగానే అనగా 78 మార్చిలోనే అంతమవుతుంది.

వచ్చే ఏడాది నూతన నిరంతర ప్రణాళిక మొదటి సంవత్సరం కూడా అవుతుంది. పేద జరిగిన ప్రణాళికా సంఘం పూర్తి సమావేశానికి రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, పోలీసుమంత్రి శ్రీ చరణ్ సింగ్, ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. డి. కె. అలకడావాలా హాజరయ్యారు.

నిరంతర ప్రణాళిక సిద్ధాంతాన్ని ఆమోదించటంలో ప్రణాళికా సంఘం విధుల గురించిన వివాదం వెనుకబడిపోయింది.

ప్రణాళికా సంఘం విధులను తగ్గించి ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపుతుంది. సమగ్రమైన ప్రణాళికా రచన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడి వ్యయాలు అన్నింటిపై కంట్రోలు అవసరమని ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నొక్కి వక్కాణించారు.

ముందు పెట్టుబడికి సంబంధించిన ప్రణాళికనుఆర్థిక వ్యవస్థలో పొదుపుమొత్తాలు గూర్చిన వాస్తవిక మదింపు ఆధారంగా వుండాలని ఆయన అన్నారు.

ప్రణాళికా బాగోగులను, పెరిగిన ఉద్యోగావకాశాలు, ఆదాయాల రూపేణా సాధించబడిన ఫలితాల దృష్ట్యా నిర్ణయించాలని వుంటుందన్నారు.

ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడం, దారిద్ర్య నిర్మూలన లక్ష్యాలను సాధించేందుకు గ్రామీణ వ్యవసాయం, ఇరిగేషన్, చిన్నతరహా పరిశ్రమలకు సుమారుగా బదలాయించాలన్న కోర్కెను ప్రణాళికా సంఘం గమనించింది.

ధరల స్థిరీకరణకు కొన్ని ముఖ్యావసర సరకుల నిల్వలను పెంచేందుకు డబ్బు సమకూర్చడం కూడా అవసరం. నూతన ప్రణాళికా లక్ష్యాలు, పెట్టుబడి ప్రాధాన్యత దృష్ట్యా వాటి ప్రభావాలను అన్ని స్థాయిలలో పూర్తిగా అవగాహన చేసుకోవడం అవసరం.

వివిధ రంగాల మధ్య ప్రాధాన్యతలను వెంటనే పునర్విచారించటం అవసరం. ఈ దృష్ట్యా, 1978—79 వార్షిక ప్రణాళిక నూతన, మధ్యంతర పెట్టుబడి ప్రణాళికలో భాగంగా ఉండాలని ప్రణాళికాసంఘం నిర్ణయించింది.

మంత్రివర్గ విస్తరణపై జనతా విమర్శ: ముఖ్యమంత్రి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10: 'రాష్ట్ర జనతా పార్టీలో రాజకీయ దివాళాకోరు జనంలోవుంది. చతురుల ఇల్లును చెక్కచెక్కలు ముందు వారు తమ ఇల్లును చక్కచెట్టుకోవడం మంచిది. తమ పార్టీ అధ్యక్షుడ్ని ఇంతవరకు ఎన్నుకోనిస్థితిలో వారు ఉన్నారు' అని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శనివారం సాయంత్రం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, కాంగ్రెస్ పార్టీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని జనతాపార్టీ నాయకులు చేసిన విమర్శపై వ్యాఖ్యానించవలసిందని అడుగగా, ముఖ్యమంత్రి ఉద్రేకంగానే సైద్ధాంతికంగా అన్నారు. 'నేను ఎక్కడకు పిలిస్తే ఆ పార్టీ గురించి ఒక్కమాట అనడంలేదు. వారికి ఏ పనిలేదు. అస్తవ్యవహారం ఏవో ప్రకటనలు చేస్తున్నారు. వారి పార్టీకి రాష్ట్రశాఖ అధ్యక్షుణ్ని ఇంతవరకు ఎన్నుకోలేకపోయారు. ఇతరులను విమర్శించే ముందు వాళ్ళ ఇలువాళ్ళు చెక్కచెట్లు కోవడం మంచిది. ఇంతకాలం వారు రాష్ట్ర పార్టీ అధ్యక్షుణ్ని ఎంపిక చేసుకోలేకపోయారంటే రాజకీయ దివాళాకోరుతనంలో ఎవరు వున్నదీ తెలుస్తూనే వుంది'' అని శ్రీ వెంగళరావు అన్నారు.

మద్యనిషేధంవల్ల నష్టం భర్తీకి ప్రతిపాదనలు

హైదరాబాద్, సెప్టెంబరు 10: '4 ఏళ్లలో సంపూర్ణ మద్య నిషేధం ఎలా రాష్ట్ర ప్రభుత్వానికి రాబడిలో వచ్చే నష్టం గురించి నేడు ఆర్థిక వివారణ సంఘానికి నివేదించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శనివారం సాయంత్రం ఇక్కడ చెప్పారు.

మంత్రిమండలి సమావేశానంతరం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యనిషేధం దశలవారిగా అమలు కాగలదని శ్రీ వెంగళరావు అన్నారు. మద్యాలు గురించి, పత్రికల్లో ఆధ్వర్యైజమెంట్లు జారీ చేయడం, రోడ్లు కూడలి ప్రాంతాల్లో ప్రదర్శనలను నిషేధించడానికి త్వరలో ఆర్డినెన్సు జారీచేయనున్నట్లు ఆయన తెల్పారు.

మంత్రివర్గ విస్తరణ దుష్ట్యా, కొత్త మంత్రులను పదవులు చేయడం కోసం ఈ సమావేశం కేవలం ఔపచారికంగా జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

జిల్లా సహకార కేంద్ర బాంకుల సిబ్బంది సమ్మె విరమణకు ముఖ్యమంత్రి ప్రకటించారు. వీరు ముందు సమ్మె విరమిస్తే, తక్కువ జీతాలు వచ్చే 4వ తరగతి సిబ్బంది కోర్కెలను ప్రభుత్వం పానుభూతితో పరిశీలించగలదని ముఖ్యమంత్రి అన్నారు. ఎట్టి ఒత్తిడులకు ప్రభుత్వం లొంగబోదని ఆయన స్పష్టం చేశారు. సహకార కేంద్ర బాంకుల ద్వారా రైతులకు బుణాలు పంపిణీ చేసేందుకు రిజర్వుబాంకు ఇస్తున్న మొత్తాన్ని 13.75 శాతం సబ్సిడీ రైతులకు పంపిణీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెల్పారు. రైతు లపై ఇంకా భారం వేయడం ప్రభుత్వ ఏదానం కాదని అన్నారు. సహకార కేంద్ర బాంకుల సిబ్బంది ఇర్బుల కోసమే 7 శాతం పై రిజర్వు బాంకు నుండి వచ్చే మొత్తంపై 6.75 శాతం అధికంగా వసూలు చేసుకొని రైతులకు యివ్వవలసి వస్తుందని, కాపున బాంకు సిబ్బంది కూడా నీతి న్యాయమైన ఆలోచించాలని ముఖ్యమంత్రి కోరారు.

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రాజన్ శనివారం తమను కల్సుకొన్నారని, బీబీనగర్—నడికుడి రైలుమార్గం సత్వరం పూర్తి చేయవలసిన అవసరం గురించి ఆయనకు చెప్పామని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రథమంగా యినాళ విద్యుత్ ఉత్పత్తి 870 మెగావాట్లకు చేరిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. వర్షాలు బాగా పడినందున, జలాశయాల్లో నీటిమట్టం పెరిగి, లభిత విద్యుదుత్పత్తికి దోహదం జరిగిందని ఆయన అన్నారు. కొత్తగూడెం థర్మల్ కేంద్రంలోని 5, 6 యూనిట్లు మరమ్మతులకు గురి కావడం వల్ల మధ్య విద్యుదుత్పత్తిలో కొరత ఏర్పడిందని ఆయన చెప్పారు. ఇప్పుడు ఒక యూనిట్ ఓవర్ ఆయిలింగ్ జరుగుతుందని, అందుకు 2 నెలల పడుతుందని, తర్వాత మరో యూనిట్‌ను ఓవర్ ఆయిల్ చేయడం జరుగుతుందని, విద్యుత్ శాఖమంత్రి శ్రీ జి. రాజారామ్ తెల్పారు.

నిజామాబాద్‌లో ఎరువుల కొరత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, కొరత వున్న ప్రాంతాలకు వెంటనే ఎరువుల సరఫరాకు అధికారులను ఆదేశించగలమని అన్నారు.

రాష్ట్రపతికి దక్షిణాది ఆహారం

న్యూయార్క్, సెప్టెంబరు 10: భారత రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ ఆస్పత్రిలో తమ పడక నుంచి లేచి నడవలేక అటు ఇటు నడిచారు.

ఆయన డాక్టర్లు నిర్ణయించిన కొన్ని 'ఎక్సర్‌సైజులు'సు ఆయన తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారు. ఆహారం విషయంలో పెట్టిన నిర్బంధాలు డాక్టర్లు తొలగించారు. శ్రీ రెడ్డి ఇప్పుడు దక్షిణాది ఆహారం, ఇడ్లీ, సాంబారు కూడా తీసుకుంటున్నారు. ఆయన బాగా కోలుకుంటున్నారు. వార్తాపత్రికలు మొదలైనవి చదువుకుంటూ కాలం గడుపుతున్నారు. వార్తా పత్రికలతో సహా అన్ని పత్రికలు ఆయనకు లోజ్ ఎంబర్ ఇండియా విమానంలో వస్తున్నాయి. టెలెక్స్ ద్వారా న్యూఢిల్లీ నుండి ఎప్పటికప్పుడు జాతీయ స్థాయి వార్తలు తెలియచేస్తున్నారు.

స్వదేశానికి సాధ్యమైనంత త్వరగా తిరిగి వెళ్లేందుకు శ్రీ రెడ్డి ఆత్రంగా వున్నారు. వచ్చే కొద్ది రోజులలో ఆపరేషన్ కుట్లు తీసివేస్తారు. ఆ తరువాత ఆయన తమ స్వదేశానికి తిరుగు ప్రయాణం విషయమై డాక్టర్లతో సంప్రతించి నిర్ణయం తీసుకుంటారు.

అయితే డాక్టర్లు సాధ్యమైనంత ఎక్కువగా ఇక్కడే విశ్రాంతి తీసుకోవాలని భావిస్తున్నారు. ఎందుకంటే ఆయన ఢిల్లీకి తిరిగి వెళితే ఆయనను చూడవచ్చే వారిని కంట్రోలు చేయటం కాని, వారిని చూడకుండా శ్రీ రెడ్డిని నివారించటం సాధ్యపడదని వారు భావిస్తున్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డికి చవాన్ సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి జరిగిన ఆపరేషన్ విజయవంతం అయినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు శ్రీ వై. బి. చవాన్ రాష్ట్రపతికి సందేశాన్ని పంపారు.

జనతానుండ మణిపూర్ మాజీ మంత్రుల సస్పెన్షన్

ఇంఫాల్, సెప్టెంబరు 10: క్రిమినల్ కేసులలో ఇరుక్కున్న మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రాజకుమార్ దోరేంద్ర సింగ్, మాజీ మంత్రులు శ్రీ రాజకుమార్ రణబీర్‌సింగ్, శ్రీ రిషాన్‌కీ సింగ్‌లను జనతా పార్టీ సభ్యత్వం నుండి సస్పెండు చేయడం జరిగింది. వారంతా జనతా ఎం. ఎల్. ఎ.లు.

వాతావరణం

హైదరాబాదు, సెప్టెంబర్ 10:
నగరంలో నిన్నటివాతావరణం వివరాలు
గరిష్ఠ ఉష్ణోగ్రత 30 సెం
కనిష్ఠ ఉష్ణోగ్రత 22 సెం
గాలిలో తేమ 47 శాతం

ఏకపక్షపాలన ఏర్పాటుకు జనతా యత్నాలు: బ్రహ్మానంద రెడ్డి విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 10: దేశంలో ఏకపక్ష పాలనను ఏర్పాటు చేయటానికి జనతా పార్టీ ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విమర్శించారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సమన్వయ సంఘం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ రెడ్డి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కొనసాగాలంటే ప్రతిపక్షాలు స్థైర్యం సమర్థంగా మనుగడ సాగించగలగాలని అన్నారు.

జనతాపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక శాసన సభలను ఒకే సారి రద్దుచేసిందని, ఇది దురదృష్టకరమని అంటూ శ్రీ రెడ్డి 'ఈ చర్య చట్టవిరుద్ధం రాజ్యాంగ విరుద్ధం' అని ఖండించారు.

'కాంగ్రెస్ పార్టీ నిర్వాద పార్టీ (శేయస్సుకువ్వ) దేశ (శేయస్సుకే ప్రాధాన్యత యిచ్చింది. జాతీయ ప్రయోజనాల ముందు పార్టీ ప్రయోజనాలను ఏనాడూ అక్కర్యపెట్టలేదు. ఈరోజున పార్లమెంటులో ప్రతిపక్షంలోవున్న కాంగ్రెస్ జనతా పార్టీ ప్రభుత్వంలో నిర్మాణాత్మకంగా సహకరించగలనని హామీ యిచ్చింది. దేశ ప్రయోజనాలను, ప్రజాస్వామ్య, లౌకిక, సోషలిస్టు ఆదర్శాలను పెంపొందించే అనేక కార్యక్రమాలనూ, విధానాలనూ కాంగ్రెస్ రూపొందించింది. ఎన్ని ఇబ్బందులు తలెత్తినా దేశ సమైక్యతను దెబ్బతీసే పనులకు పూనుకోవలదని కాంగ్రెస్ కార్యకర్తలను కోరుతున్నాను' అని శ్రీ రెడ్డి అన్నారు.

తాము అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుండి పార్టీని జీవితం నడుపటానికి తీసుకున్న చర్యలను శ్రీ రెడ్డి వివరించారు.

మహిళా విభాగం సమావేశంలో మాట్లాడుతూ పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరల సమస్యలను పరిష్కరించే బాధ్యత నుండి జనతా ప్రభుత్వం తప్పుకుంటోందని ఆయన విమర్శించారు.

తాత్కాలికోద్యోగులకు అదనపు అలవెన్సు: ప్రభుత్వ ఉత్తరువు జారీ

హైదరాబాదు, సెప్టెంబరు 11: (ప్రత్యేకవార్త) తాత్కాలిక ఉద్యోగులకు 'అదనపు అలవెన్సు'' ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయం 1969 సెప్టెంబరు 3 నుంచి అమలౌతుందని ఈ సందర్భంగా జారీ అయిన ఉత్తరువులో తెలియజేయబడింది.

ఇదివరకే అదనపు వేతనం ఇచ్చిన కేసులు తిరిగి లెక్కలోకి తీసుకోనక్కరలేదు ఈ ఉత్తరువు జారీఅయిన వెంటనే ఇంకా పరిష్కారం కాని వాటిని ఈ ఉత్తరువును దృష్టిలో ఉంచుకుని పరిష్కరించాల్సి ఉంటుందని అందులోపేర్కొనడంజరిగింది. అవసరమైన నిబంధనలకు సవరణలు వెడిగా జారీచేస్తారు.

నగరంలో జనతా యువజన నాయకుని హత్య

హైదరాబాద్, సెప్టెంబరు 10: జనతా పార్టీ యువజన నాయకుడు శ్రీ యాదవరెడ్డి (30) ని గత రాత్రి ఇక్కడ పుల్లీలేరు సమీపంలో ఎవరో దారుణంగా హత్య చేశారు. రోడ్డు మధ్యలో నిలచివున్న జీపుల్ ఫ్రంట్ సీటుపై ఆయన శవం కనిపించింది. నెత్తిపైన, మెడపైన బాగా లోతుగా దిగిన కత్తిపోట్లు 12 ఉన్నాయి. జీపు ఇంజను ఆగిపోయిన రైట్లు మాత్రం వెలుగుతూనే వున్నాయి.

హత్యాస్థలానికి సమీపంలో ఒక మంగలి కత్తి, ఒక చాకు, ఒక సైకిలు, ఒక స్త్రీ చెప్పు పోలీసులకు కనిపించాయి.

పోలీసులు నేరస్థులకోసం గాలిస్తున్నారు.

జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు, నల్ల బాడ్జీలు ధరించి శ్రీ యాదవరెడ్డి శవాన్ని వూరేగింపుగా రాజేంద్రనగర్‌లోని ఆయన ఇంటికి తీసుకువెళ్లారు. అక్కడినుండి అంత్యక్రియలకుగాను శవాన్ని వారి స్వగ్రామానికి పంపారు.

ఈ ఘోర హత్యపట్ల శాసన సభ్యులు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి, శ్రీ పి. పుల్లారెడ్డి తమ దిగ్భ్రాంతిని వెల్లడించారు. రాష్ట్ర జనతా పార్టీ ఆ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే చేపట్టవలసిన చర్య తీసుకోవాలని కోరింది. శ్రీ యాదవరెడ్డి కుటుంబానికి తమ సంతాపాన్ని వెల్లడించింది.

ఈ హత్యా రహస్యాన్ని త్వరలోనే బయటపడగలమని ధైర్యంతో పోలీసులు వున్నారు.

జనసిస్ భారవా ఎదుట సాక్ష్యం: ప్రజలకు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 10: రాష్ట్రంలో నక్సలైట్లపై జరిగిన హత్యాకాండ, ఆరోపణల గురించి దర్యాప్తు జరుపుతున్న శ్రీ భార్గవి కమిషన్ ఎదుట సాక్ష్యం ఇచ్చి బహిరంగపరిచి పిలిచింగా ప్రజలకు మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య, జనతాపార్టీ నాయకులు శ్రీ ఇ. అయ్యపు రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నక్సలైట్లలో 'సంఘర్షణల గురించి, ఇతర సంఘటనల గురించి తమకు తెలిసిన సమాచారాలను కమిషన్‌కు వెల్లడించడానికి ధైర్యంగా ముందుకు రావలసిందిగా ప్రజలను కోరారు.

(శ్రీ సుందరయ్య, (శ్రీ అయ్యపు) రెడ్డి శనివారం నాడు ఇక్కడ ప్రత్రికా గోష్ఠి మాట్లాడారు.

సాక్ష్యం ఇచ్చేవారి భద్రతకు లోపం ఉండదని వారు ప్రజలకు హామీ ఇచ్చారు.

కమిషన్ ముందు ధైర్యంగా వాస్తవాలు వెల్లడించాలని వారు పోలీసు అధికారులను కూడా కోరారు.

సన్నకారు రైతులకు రు. 90కోట్లకు పైగా సహాయం

హైదరాబాద్, సెప్టెంబరు 10: ఈ ఏడ ది గాంధి జయంతిపాటు వచ్చేనెల 2 వ తేదినుండి గ్రామీణాభివృద్ధి వారోత్సవాలు రాష్ట్రంలో జరుపబడుతాయి.

ఎస్.ఎస్.డి.ఎ. డి.పి.ఎ.పి. ప్రాజెక్టు అధికారుల, అధికారుల బాంకర్ల సమావేశంలో ఇందుకు నిర్ణయం జరిగింది.

(గామీణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ పి. శేషావతారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ 79 మార్చి ఆఖరువరకు డి.పి.ఎ.పి. క్రింద కేంద్ర సబ్సిడీగా రు. 20.50 కోటు లభిస్తుందని, బాంకులు సహకార సంఘాలు రు. 60—70 కోట్లదాకా ఇర్చు చేస్తాయని భావించబడుతున్నదని చెప్పారు.

డి.పి.ఎ.పి. కార్యక్రమంక్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగి ప్రణాళికా కాలం ఆంతటకి రు. 34.40 కోట్లు ఇర్చుపెస్తాయి. ఇందులో అనంతపురం జిల్లాకు రు. 8 కోట్లు లభిస్తుంది. దీనికితోడు ప్రపంచ బాంకు ఒక కోటి రూపాయలు ఇస్తుంది. చిత్తూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరేసికోట్ల రూపాయలు, నల్గొండ జిల్లాకు రు. 60 లక్షలు, ప్రకాశంజిల్లాకు కోటి 8 లక్షల రూపాయలు లభిస్తుంది.

ఎస్.ఎస్.డి.ఎ. కార్యక్రమాలు క్రింద మూడు లక్షల మంది రైతులు, 34,900 మంది వ్యవసాయ కూలీలు ప్రయోజనం పొందారని ఆయన అన్నారు.

సిమెంట్ కార్మికుల సమ్మె నివారణ అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: బొంబాయిలో సిమెంటు పరిశ్రమ యజమానులు, కార్మికుల ప్రతినిధుల మధ్య సంప్రతింపులు తిరిగి ప్రారంభమైనందున శనివారం 14 నుండి చేపట్టవలసిన జరుగనున్న సిమెంటు కార్మికుల సమ్మెను నివారించే ప్రయత్నాలు మొదలయ్యాయి.

జనతా ప్రభుత్వం కృషి అల్పమైనదికాదు: బహుగుణ

మద్రాసు, సెప్టెంబరు 10: అయిదు నెలల స్వల్పవ్యవధిలో మరి ఏ ఇతర ప్రభుత్వం జనతాప్రభుత్వంకన్నా మిన్నగా వ్యవహరించలేదని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ హెచ్. యన్. బహుగుణ ఇక్కడ చెప్పారు.

ఢిల్లీనుంచి శనివారంనాడు ఇక్కడకువచ్చిన శ్రీ బహుగుణ, రాజభవన్‌లో పత్రికాలవారితో మాట్లాడుతూ, జనతాప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకోసం చేసిన పని ఒక్కటీలేదని ప్రముఖులుగాని ఒకవేళ చేసిన విమర్శకు సమాధాన మిచ్చారు.

జనతాప్రభుత్వం చేసిన మొట్టమొదటిపని దేశంలో భయాభావస్థితిని తొలగించడమని ఆయన అన్నారు.

"ఆ అంధకారయుగం, దుష్టశక్తులు అంతరించాయి. అర్థరాత్రి అరెస్టులు ఇప్పుడు లేవు. ప్రస్తుత ప్రభుత్వం అరమరికలు లేనిదని ప్రపంచానికంతటికి తెలుసు" అని శ్రీ బహుగుణ అన్నారు.

(ప్రజలను సంతృప్తిపెట్టడానికి ప్రభుత్వం ఏదో ఒక ఆర్థిక విధాన ప్రకటన చేయడం కష్టంకాదని, అయితే పూర్వ ప్రభుత్వం చేసిన అవే తప్పిదాలను సరిచేయవలసి ఉన్నదని, త్వరలోనే ఏ నిర్ణయమూ చేయడం ప్రమాదానికి తప్పదు లేదని శ్రీ బహుగుణ అన్నారు.

అట్టడుగు మనిషి వరకూ ప్రయోజనం పొందే విధంగా సమర్థవంతంగా అమలు చేయగల నిజాయితీ పథకాన్ని రూపొందించవలసి ఉన్నదని, వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలు రావలసి వస్తుందని ఆయన అన్నారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదల సమస్యలను సమర్థంగా పరిష్కరించడానికి కొన్ని సంప్రదాయ పద్ధతులు కొనసాగుతున్నాయి. కట్టడిలోపైన నిర్ణయాలు తీసుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

నిరుద్యోగం సమస్య పరిష్కారానికి అవసరం సంపదకు, అర్థకార్యకలాపాలకు, ప్రభుత్వపరిధిలో పరిశ్రమలు కార్యక్రమాలు పెట్టవలసివస్తే ప్రజలను నియోగించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

తంతి, తపాల ఉద్యోగుల బోనసు కోర్కె తిరస్కృతి

భోపాల్, సెప్టెంబరు 10: బోనసు చెల్లించాలన్న తంతి, తపాలా ఉద్యోగుల, కోర్కెను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బిజిలాల్‌వర్మ నేడు తిరస్కరించారు. తంతి, తపాలాశాఖల సిబ్బందిలు దాదాపు నెల్లాళ్ల క్రితం సమ్మెకు దిగారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: కేంద్ర గిడ్డంగి సంస్థ ఉద్యోగులు సమ్మెలో 25 రోజులుగా జరుపుతున్న సమ్మెను నేడు విరమించింది. సమ్మెకు ప్రధానులు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ కలుసుకున్న తరువాత సమ్మె విరమణకు నిర్ణయించారు.

రాష్ట్రంసహాయాన్ని అందిస్తే త్వరగా నడికుడి బీబీనగర్ మార్గం నిర్మాణం పూర్తి: రాజన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10: కొత్త రైలు మార్గం నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వాలు ఏదోవిధంగా సహాయపడటానికి ముందుకు వచ్చినట్లయితే త్వరితంగా పూర్తి కాగలదని రైల్వే బోర్డు అధ్యక్షులు శ్రీ కె. ఎస్. రాజన్ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో సూచించారని చెప్పారు.

నడికుడి—బీబీనగర్ రైలుమార్గం నిర్మాణాన్ని త్వరితం చేయుటకు ప్రయత్నిస్తారా లని ప్రశ్నించగా రైలు మార్గాల నిర్మాణాన్ని త్వరితం చేయడానికి కొన్ని రాష్ట్రాలు రైల్వేలకు పలు విధాలుగా సహాయపడుతున్నాయని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సహాయపడితే ఈ మార్గం నిర్మాణాన్ని త్వరితంగా పూర్తి చేయవచ్చునని ఆయన అన్నారు.

రవాణా సౌకర్యాల ఏర్పాటు కూడా ఆయా కట్టు అభివృద్ధిలో భాగమే గనుక నాగార్జునసాగర్ పూర్తి చేయడానికి ప్రపంచబ్యాంకు వద్ద పెట్టుకున్న సహాయాన్ని కొంత మట్టు మళ్లించవచ్చునని ఆయన సూచించారు.

నర్సాపూర్ సంవత్సరంలో అన్ని రైల్వే లైనులూ కొత్త మార్గాలలోకి మార్చేయబడి రు. 20 కోట్లనాని ఆయన చెప్పారు. ప్రస్తుతంవున్న ప్రాజెక్టులకు రు. 350 కోట్లు ఇర్చు కాగలదన్నారు.

నగర శివారు ప్రాంతాలను కలిపే పట్టణాలకు రైల్వే సర్వే ప్రస్తుతం జరుగుతోందని, ఒక సంవత్సరంలో ఇది పూర్తి కావచ్చునని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో సహా ఏడు దేశాలకు రు. 320 కోట అమెరికన్ ఆయుధాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 10: మొత్తం ఏడు దేశాలకు సుమారు 320 కోట్ల రూపాయల విలువ కలిగిన సైనిక పరికరాలు, శిక్షణ సమకూర్చనున్నట్లు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. ఈ ప్రతిపాదనను 'కాంగ్రెస్'కు తెలియజేసినట్టు శుక్రవారం తెలిపారు.

ఈ సహాయం అందుకునే దేశాలు: బ్రిటన్, పాకిస్తాను, తాయిలాండ్, ఎల్ సాల్వెడార్, ఇజ్రాయిల్.

మిగిలిన దేశాలకంటే బ్రిటన్‌కు ఎక్కువ సహాయం అందుతుంది. సుమారు 192 కోట్ల రూపాయల విలువచేసే హెలికాప్టర్ సామగ్రి అందిస్తుంది.

పాకిస్తానుకు సుమారు 8 కోట్ల విలువ చేసే 28వేల రకాల్ల 105 యం.యం. మందుగుండు సామగ్రి అమ్ముతారు.

తాయిలాండ్‌కు అమ్మే సామగ్రిలో విమానాలు, హెలికాప్టర్లు, ఉన్నాయి. ఇరాన్‌కు చెందిన 200 మంది వైమానిక సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఆ దేశానికి విమాన విధ్వంసక క్షిపణులు కూడా అమ్ముతారు.

స్పెయిన్‌కు వివిధ రకాల క్షిపణులు అమ్ముతారు, తైవాన్‌కు టాంకులు, ఇజ్రాయెల్‌కు 155 యం.యం. మందుగుండు సామగ్రి అభిస్తుంది.



రైల్వే ఛార్జీల సంస్కరణకు సంఘం

భువనేశ్వర్, సెప్టెంబరు 10: భారత ఆయన అన్నారు.

రైల్వేలో సరుకుల రవాణా చార్జీలు, ప్రయాణికుల చార్జీల వ్యవస్థను సరిచేయడం, దాని సంస్కరణలకు తగు సిఫార్సులు చేసేందుకు ముగ్గురు నిపుణులతో ఒక తదుపరిదాన సంఘమును ఏర్పాటు చేసినట్లు, రైల్వేశాఖ మంత్రి శ్రీ మధుదండావతే నేడిక్కడ ప్రకటించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త డా. సామ్. కె. పరాంజపే ఈ సంఘానికి అధ్యక్షులుగా, రైల్వే బోర్డు సభ్యులు శ్రీ కె. టి. పాల్ చందూ (ఫైనాన్స్), శ్రీ పి. కె. ఎస్. ఛాటర్జీ (ప్రణాళిక) తదితరులు సభ్యులుగా ఉంటారని మంత్రి చెప్పారు.

ఈ సంఘం తన పనిని పూర్త

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయము

"గృహకల్ప", ముకరంజాహి రోడ్, హైదరాబాద్.

ప్రకటన

ఈ దిగువ తెలిపిన ప్రదేశములలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారిచే నిర్మింపబడిన గృహములు లాట్లలో డ్రా ద్వారా వాటి విలువలో 50 శాతం/20 శాతం సొమ్మును చెల్లించి ఒకేసారి అమ్మకం పద్ధతి/అద్దె కొనుగోలు పద్ధతిపైన కేటాయింపునకు చూపబడుచున్నవి.

క్రమ సంఖ్య	కేటాయింపు పద్ధతి	కేటాయింపునకు చూపబడుచున్న గృహముల సంఖ్య	ప్లింత్ ఏరియా చదరపు అడుగులలో	ప్లాటు ఏరియా చదరపు గజములలో	ప్రతిగృహము/ప్లాటుయొక్క తాత్కాలిక విలువ	కేటాయింపు జరిగినపిదప ముందుగా చెల్లించవలసిన సొమ్ము	ధరావతు సొమ్ము	వడ్డీ వగైరలతో మిగతా సొమ్మును చెల్లించుటకు కాలపరిమితి
1	2	3	4	5	6	7	8	9
	1. సంజీవరెడ్డి నగర్							
	మధ్యాదాయ వర్గపు ప్లాట్లు (MF 1/3 RT)				రూ.	రూ.	రూ.	
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి	2	1104.80	—	49,000	49,000	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	1	1104.80	—	49,000	24,500	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి	6	1104.80	—	49,000	9,800	1,000	12 సంవత్సరములు
	మొత్తం	9						
	అల్పాదాయ వర్గపు ప్లాట్లు (L F 5/SRT)							
1.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	1	453.40	—	20,700	4,140	100	15 సంవత్సరములు
	అల్పాదాయ వర్గపు ప్లాట్లు (SRT)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి	3	522.00	—	27,500	27,500	100	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	3	522.00	—	27,500	13,750	100	7½ సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	12	522.00	—	27,500	5,500	100	15 సంవత్సరములు
	మొత్తం	18						
	2. పొట్టి శ్రీరాములు నగర్							
	మధ్యాదాయ వర్గపు ప్లాట్లు (Curved)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	1026.00	—	53,900	53,900	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	1	1026.00	—	53,900	26,950	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	2	1026.00	—	53,900	10,780	1,000	12 సంవత్సరములు
	మొత్తం	4						
	మధ్యాదాయ వర్గపు ప్లాట్లు (Straight)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	991.00	—	51,800	51,800	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	1	991.00	—	51,800	25,900	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	2	991.00	—	51,800	10,360	1,000	12 సంవత్సరములు
	మొత్తం	4						
	అల్పాదాయ వర్గపు ప్లాట్లు							
1.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	2	752.38	—	40,000	8,000	200	15 సంవత్సరములు
	3. ఎర్రన్నగుట్ట							
	మధ్యాదాయ వర్గపు ప్లాట్లు							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	991.00	—	70,000	70,000	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	1	991.00	—	70,000	35,000	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	4	991.00	—	70,000	14,000	1,000	12 సంవత్సరములు
	మొత్తం	6						
	4. బహాదూర్ ఖాన్ గూడ							
	అర్థికంగా బలహీన వర్గాల వారికి గృహములు							
1.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	60	321.44	80.66	14,800	2,960	100	20 సంవత్సరములు
	5. పతేనగర్							
	మధ్యాదాయ వర్గపు ప్లాట్లు							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	3	934.00	118.00	51,700	51,700	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	2	934.00	118.00	51,700	25,850	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	10	934.00	118.00	51,700	10,340	1,000	12 సంవత్సరములు
	మొత్తం	15						
	అల్పాదాయ వర్గపు ప్లాట్లు							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	41	405.00	67.00	21,000	21,000	200	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	41	405.00	67.00	21,000	10,500	200	7½ సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	190	405.00	67.00	21,000	4,200	200	15 సంవత్సరములు
	మొత్తం	272						
	అర్థికంగా వెనుకబడిన వర్గాలవారి గృహములు							
1.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి అద్దె కొనుగోలు పద్ధతి.	64	246.00	38.00	10,400	2,080	100	20 సంవత్సరములు
	6. కాకినాడ							
	మధ్యాదాయ వర్గ గృహములు:							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	897.00	300.00	46,200	46,200	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	1	897.00	300.00	46,200	23,100	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	2	897.00	300.00	46,200	9,240	1,000	12 సంవత్సరములు
	మొత్తం	4						
	అల్పాదాయవర్గ గృహములు:							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	510.00	150.00	30,100	30,100	200	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	1	510.00	150.00	30,100	15,050	200	7½ సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	6	510.00	150.00	30,100	6,020	200	15 సంవత్సరములు
	మొత్తం	8						
	అర్థికంగా వెనుకబడిన తరగతులవారికొరకు గృహములు:							
1.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	6	365.00	98.00	12,900	2,580	100	20 సంవత్సరములు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

జగ్గయ్యపేట గ్రామ పంచాయితి

Roc. No. 1414/77A

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట గ్రామ పంచాయితీ 1977—78వ సం. వకు కిరోసిన్ వీధి దీపములు సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. 22.9.1977 తేది గురువారము సాయంత్రం 4—00 గంటలకు జగ్గయ్యపేట గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసరుగారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని తీసికొనబడి తిరిగి అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు అప్పటికి హాజరుకాబడు టెండరుదారుల సమక్షమున పీళ్లు తెరువబడును. టెండరు షరతులు, మిగతా వివరములు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును. టెండరు ధరావత్తు రూ. 100 లు కట్టి టెండరు పెట్టవలయును.

(సం) టి దేవరాజు సుధి,
స్పెషల్ ఆఫీసర్.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివద్దులు.

[1] కనుమర్లపూడి అక్కమ్మ&గునుపూడి అమ్మమ్మ ఫెస్ (బ్రాకర్) 13/594 చిప్పబజారు, నెల్లూరువారి తాలూకు కాలపరిమితిగడిచినప్పటికి విడిపించని పద్దులు వేలంపాటలాగులో వివరించిన ప్రకారం 20.9.77 ది॥ గం॥10 ల నుంచి 13/594 చిప్పబజారు, నెల్లూరులో బహిరంగముగా వేలంజరుపబడును.

[2] ఎం.చాందీమల్ జైన్ ఫెస్ బ్రాకర్ 3/351 నగిరివీధి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు 26.9.77 ది॥ పుదయం గం॥10 నుండి 3/351 నగిరివీధి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

గమనిక :— పై వేలములకు సంబంధించిన ఆపాములకుయోట్టి ఆక్షేపణలువున్నను తగు కారణమునువిరూపించినయెడల వారిపద్దులు వేలమునుండిమినహాయించబడును.

కె.వి.ర వకృష్ణారావు, ప్రభుత్వముఆమోదించిన వేలముదారు, 11/173 సంతపేట, నెల్లూరు

కువైట్ క్రూడాయిల్ ధరతగ్గింపు

కువైట్, సెప్టెంబరు 10: క్రూడాయిల్ ధర బ్యారెల్ 1 కి 10 సెంట్లు తగ్గించడానికి కువైట్ అంగీకరించింది. ఇకనుంచి బ్యారెల్ 12.37 డాలర్లనుంచి 12.7 డాలర్లకు తగ్గుతుంది. నాలుగువారాల చర్చల ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది. కొనుగోలు రేటు 10 సెంటులు కాంట్రాక్టు ప్రకారం పూర్తి కోటా తీసుకోవలసి కువైట్ సరఫరాపెట్టింది.

రహంతుల్లాకు అభినందనలు

హైదరాబాదు, సెప్టెంబరు 10: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసిన శ్రీ రహంతుల్లాను పలువురు మిత్రులు నిన్న, ఇవాళ కలుసుకుని వారికి అభినందనలు తెలియజేసి, తమ శుభాకాంక్షలు అందించారు.

అమ్మకము

పెట్రోల్ ఇంజిన్‌తో మంచి కండిషన్‌లో గల 1961 మోడల్ జీప్ అమ్మబడును గలదు. తేది 30.9.1977 నాడు గాని తేదీ అంతకుముందుగా గాని డైరక్టర్, ఖాదీ & విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్, తిలక్ రోడ్, హైదరాబాదు వారిని సంప్రదించండి.

వధువు కావలెను

5'—8''లు ఎత్తు, 25 సం॥లు వయస్సు B.Sc. నెలసరి 2000 లు పైగా రాబడితో వ్యాపారము చేయుచున్న వైదిక బ్రాహ్మణ యువకునకు ఇదే కులస్థురాలగు చదువుకున్న కన్య కావలెను. ఆసక్తి గలవారు ఫోటోతో సంప్రదించండి. బాక్సు నెం. 5730, లేదా ఆంధ్రపత్రిక, విజయవాడ— 3.

పుస్తకములు

1. గ్రామ ముసాయిదా పరీక్ష దర్పణం. 1,2, భాగములు వెల రు. 10—00.
2. గ్రామ కరణము: పరీక్ష దర్పణము. 1,2, భాగములు వెల రు. 8—00.
3. కరణాల అంతి వెల రు. 5—00.

పై పుస్తకములకు సోస్టేజీ అదనం.
బాల సరస్వతీ బుక్‌డిపో, విజయవాడ—1.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కార్యాలయము, కదిరి.

ఇందు మామూలుగా యీసమ్మంది రిజిస్టర్డు ఫర్మ్‌ల వారికి తెలియజేయడ మేమనగా కదిరి మార్కెట్టు యార్డునందు నిర్మించుచున్న రెండు గోదాములకు గాను అనగా, ఒక్కొక్కటి 100'0''X30'0'' వకు ట్రస్సులు వన్నయి చేయవలసి యున్నది. వివరములకు పై లెడ్రను వారిని సంప్రతించవలసినదిగా కోరడమైనది.

సి. శంకరయ్య, సెక్రటరీ గ్రేడ్ I | డి. రెడ్డెప్పరెడ్డి, చేర్మన్.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కదిరి

రైల్వే సామగ్రి యొక్క తుక్కు

(దక్షిణ మధ్య రైల్వే)

ది సెప్టెంబరు 19/20, 1977 నాడు ఉదయం 10 గంటలకు స్క్రాప్ డిపో, లాలాగూడ, సికింద్రాబాదువద్దను, సెప్టెంబరు 23/24, 1977 నాడు ఉదయం 10 గంటలకు జనరల్ స్టోర్సు డిపో, హుబ్లీవద్దను

వేలము అమ్మకము

మార్గము మరియు డిపోలయందు లభించగల (స్క్రాప్ స్టీల్ రైల్స్, స్లీపర్సు, వనికిరాని రోలింగ్ స్టాకు, మెషినరీలు, డ్రమ్స్, జీపులు ట్రక్కులు, రోడ్ రోలర్సు, కాంక్రీటు మిక్చర్సు, ఫెరస్, నాన్— ఫెరస్ ఇతర స్క్రాప్, వనికిరాని పేపర్లు అమ్మబడును. ఇతర వివరములకు సంప్రదించండి.

గోపీచంద్ బాలకృష్ణ ధాస్ & బ్రదర్స్
(రైల్వే వేలందారులు)
42, గనేశ చంద్ర అవెన్యూ, కలకత్తా— 13.
బ్రాంచి: 29, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్— 500361

మధ్యప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టరేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్‌యొక్క 95వ డ్రా కు సంబంధించి సెప్టెంబరు 7, 1977 నాడు కట్టిన సందు జరిగిన డ్రా ఫలితములు.

మొదటి బహుమతి (1) అన్ని సీరీస్‌లకు కలిపి రు. 100000.
II—233457

కన్సోలేషన్ బహుమతులు—6— రు. 250 ఒక్కొక్కటి.
ఐజి—233458 ఐజి—233456 ఎఎఎఫ్—233457
జిడి—233457 హెచ్‌హెచ్—233457 జెజి—233457

రెండవ బహుమతి— 1 — అన్ని సీరీస్‌లకు కలిపి— రు. 10,000
జిజి—152869

మూడవ బహుమతి — 5 — ప్రతి సీరీస్‌లో ఒకటి — రు. 1,000 ఒకటికి.
ఎఎఎఫ్—252135 జిజి—248070 హెచ్‌హెచ్—210521
ఐజి—227384 జెజి—152017.

నాల్గవ బహుమతి — 100 —(ప్రతి సీరీస్‌లో 20) రు. 100 ఒకటికి — ఈ క్రింది చివరి నాలుగు డిజిట్లుతో గల ప్రతి సీరీస్‌లోగల టిక్కెట్లు — ఎఎఎఫ్ 1839 జిజి 5021 హెచ్‌హెచ్ 2950 ఐజి 6767 జెజి 5668

ఐదవ బహుమతి— 1000— (ప్రతి సీరీస్‌లో 200) రు. 25 ఒకటికి. ఈ క్రింది చివరి మూడు డిజిట్లుతో గల ప్రతి సీరీస్‌లోగల టిక్కెట్లు — ఎఎఎఫ్ 632 జిజి 542 హెచ్‌హెచ్ 628 ఐజి 367 జెజి 997

ఆరవ బహుమతి — 10,000 (ప్రతి సీరీస్‌లో 2,000) రు. 10 ఒకటికి. ఈ క్రింది చివరి రెండు డిజిట్లుగల ప్రతి సీరీస్‌లోగల టిక్కెట్లు— ఎఎఎఫ్—77 జిజి—05 హెచ్‌హెచ్—68 ఐజి—22 జెజి—70

మధ్యప్రదేశ్ ప్రభుత్వ గజిట్‌నందు ప్రచురితమైన ఫలితములు డ్రా యొక్క అధికార పత్రికగా పరిగణించబడును.

(సం) డి. ఆర్. సింగ్,
డిప్యూటి డైరెక్టర్, ఎం. పి. స్టేట్ లాటరీస్.

డ్రా కు సంబంధించిన పూర్తి ఫలితములు భారతదేశ మంతటా గల లాటరీ ఏజెంట్ల వద్ద లభించును.

OUR NEXT OFFER
FIRST PRIZE :
Rs. 5 LAKHS IN
DUSSEHRA FESTIVAL BUMPER DRAW OF
MADHYA PRADESH STATE LOTTERY
TWO MID DRAWS · DATE OF MAIN DRAW : 20-10-1977
ONE PRIZE GUARANTEED IN EVERY 100 TICKETS
asian

1	2	3	4	5	6	7	8	9
	7. కడప							
	మధ్యాదాయవర్గ గృహములు: (ఎ) బైమెంటోర్టార్‌తో (AL టైపు)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	2	1162.00	388.89	50,900	50,900	1,000	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	2	1162.00	388.89	50,900	25,450	1,000	6 సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	8	1162.00	388.89	50,900	10,180	1,000	12 సంవత్సరములు
	మొత్తం	12						
	(బి) (సిమెంటు మోర్టార్‌తో AC టైపు)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	1	1162.00	388.89	51,300	51,300	1,000	—
2.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	2	1162.00	388.89	51,300	10,260	1,000	12 సంవత్సరములు
	మొత్తం	3						
	అల్పాదాయవర్గ గృహములు (BI టైపు)							
1.	ఒకేసారి అమ్మకపు పద్ధతి.	4	759.00	266.66	34,600	34,600	200	—
2.	విలువలో 50 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	4	759.00	266.66	34,600	17,300	200	7½ సంవత్సరములు
3.	విలువలో 20 శాతం సొమ్ము చెల్లించి, అద్దె కొనుగోలు పద్ధతి.	20	759.00	266.66	34,600	6,920	200	15 సంవత్సరములు
	మొత్తం	28						

గమనిక :

1. రూ. 4 — చెల్లించి (తిరిగి ఇవ్వరాదు) దరఖాస్తు ఫారములు, నిబంధనలు వగైరాలను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయం, 'గృహకల్ప' ముకరంజాహిల్స్, హైదరాబాదు—500001 నందును మరియు కాకినాడ మరియు కడపనందలి మునిసిపల్ కార్యాలయములలోను అన్ని పని దినములలో ది. 12—9—1977 నుండి 11.10.77 వరకు కొనుగోలు చేసుకొనవచ్చును. సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, గృహకల్ప, ముకరంజ హిల్స్, హైదరాబాదు—500001 వారి పేర్న మనియార్డరు ద్వారా రూ. 6.50 (పోస్టేజీతో సహా) ను పంపి గూడ దరఖాస్తు ఫారములు వగైరా పొందవచ్చును. ఇతర వివరములు అనగా లభించగల రిజర్వేషన్లు, ముందుగా చెల్లించవలసిన సొమ్ము వగైరాల వివరములు పై ఆఫీసులలో చూపెట్టబడియున్నవి.
2. ధరావతు సొమ్మును జంట నగరములో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుయొక్క ఏదేని బ్రాంచిలో, దీనికై బ్యాంకుచే నిర్వయి వేయబడిన ప్రత్యేక చలాను రూపములో జమ కట్టవలెను. జంట నగరములకు వెలుపల నివసించుచున్న దరఖాస్తుదారులు, ధరావతు సొమ్మును సెక్రటరీ, ఎ.పి. హౌసింగ్‌బోర్డు, 'గృహకల్ప', ముకరంజాహిల్స్, హైదరాబాద్—500001 వారి పేర్న ఏదేని షెడ్యూల్ బ్యాంక్‌నుండి పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములోనైనను చెల్లించవచ్చును.
3. ధరావతు సొమ్ముకు సంబంధించిన చలాను, డిమాండ్ డ్రాఫ్ట్‌ను ఆదాయపు సర్టిఫికేటు, వయస్సుకు సంబంధించిన సర్టిఫికేటు, ఇల్లు లేనట్లుగా తెలుపు సర్టిఫికేటు మరియు కుటుంబ వివరములకు సంబంధించిన సర్టిఫికేట్లతోపాటు దరఖాస్తు పారమునకు జతపరచి పంపవలెను.
4. భర్తీ చేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది 11—10—1977. అయినప్పటికి డిపెన్సు సర్వీసులలో పని చేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ది. 11.11.77 నాడు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపగలవచ్చును. ఆఖరు తేదీ దాటి చేరిన దరఖాస్తులు లేదా సర్టిఫికేటు అంగీకరించబడవు.
5. వివిధ తరగతుల దరఖాస్తుదారులకు చెందిన గృహములయొక్క రిజర్వేషన్ శాతం ఈ దిగువ కనబరచడమైనది.

స్కీము	ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు	డిపెన్సు అండ్ బి.ఎస్.ఎస్. వారికి	షెడ్యూల్ కులం	షెడ్యూల్ తెగలు	వెనుకబడిన తరగతులు	ప్రభుత్వ ఉద్యోగస్థులు
మధ్యాదాయ వర్గ గృహములు	5%	15%	14%	4%	—	10%
అల్పాదాయ వర్గ గృహములు	5%	15%	14%	4%	15%	20%
అర్థికంగా వెనుకబడిన తరగతులవారి గృహములు	—	15%	14%	4%	15%	20%

6. విలువలో 50% చెల్లించి అద్దెకొనుగోలు పద్ధతి మరియు ఒకేసారి అమ్మకపు పద్ధతిపై మధ్యాదాయ గృహముల కేటాయింపు విషయంలో, విదేశీ మారక (అమ్మంతి) సొమ్ము చెల్లించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అయితే అట్టవారు ఈ విషయమై తమ దరఖాస్తులో హామీ పత్రమును జత పరచవలసి ఉంటుంది.
7. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డుచే నిర్మింపబడిన మధ్యాదాయ/అల్పాదాయ/అర్థికంగా వెనుకబడిన తరగతుల గృహముల కేటాయింపు, రద్దుజేయుట మరియు అమ్మకపు పత్రము సంబంధించిన ఆ యా నియమ నిబంధనలు, పై స్కీములలో గల గృహములకు సంబంధించిన అన్ని విషయములకు వర్తించును.

ఎస్. యం. అంజాద్ అలీఖాన్, చైర్మన్.

పట్టణాలు : అద్దె ఇళ్లు

[illegible]

గత 'మే' మాసాంతంలో పెనెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన కొంతమంది ప్రజలు ఢిల్లీలో ప్రధాని శ్రీ మొరార్జీ గృహం ముందు (ఇంటి యజమానుల దౌర్జన్యాల పరికట్ట వలసిందిగా కోరుతూ) 24 గంటల 'ధర్నా' జరిపారు. అద్దె ఇళ్లలో ఉంటున్న వారి సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకై ఒక కమిటీని వేయవలసినదిగా వారు కోరారు.

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాలలో అద్దె ఇళ్లలో ఉంటున్న అసంఖ్యాకుల అవస్థలు దుర్భరమైనవి. నగర ప్రధాన భాగాలలో ఇళ్లు దొరకడమే మహాకష్టం. కాగా ఈ నగరాలలో ఇళ్లలో దిగేముందు ఆ యింట అంతవరకు ఉన్నవారికి అడ్వాన్సుగా పెద్ద మొత్తాన్ని (వేలమీద ఉంటోంది!) చెల్లించవలసివస్తోంది. కొందరు ఇళ్ల యజమానులు ఇంటి అద్దెలకు సంబంధించిన పరిమ్మెల రసీదుల (తీసుకొన్న అద్దెకు రసీదు) నివ్వడానికి అంగీకరించకపోగా, మరి కొందరు ఇళ్లు ఖాళీ చేయించడానికై గూండాలను సైతం వినియోగించడం జరుగుతోంది. (ఢిల్లీలో పెనెంట్స్ వెల్ఫేర్ అసోసియేషనువారు చేసిన ఆరోపణలలో ఇవి కూడా ఉన్నాయి.) మరి ఈ పరిస్థితులలో అద్దె ఇళ్లు ఎలా ఉన్నా, ఇళ్లు భాగు చేయవలసిందని కాని, లేదా సదుపాయాలు మెరుగు చేయవలసిందని కాని యజమానులను కోరే ధైర్యం ఎంత మందికి ఉంటుంది?

పట్టణ ప్రాంతాలలో ఇళ్ల సంఖ్య ప్రజావసరాలకు అనుగుణంగా లేకపోవడమే అద్దె ఇళ్ల సమస్యకు ముఖ్య కారణం. ఇళ్లకు గిరాకి (డిమాండు) రోజురోజుకు పెరగడంతో యజమానులు ఇళ్ల అద్దెలు పెంచడమేగాక, ఇళ్ల అద్దెలు అంటే ఇంటిలో పెంచివేయడం పరిపాటి అయిపోయింది. తంతాలం చూసుకొంటూ తమ ఇళ్లలో ఉన్న వారిని బలవంతపెట్టి ఇళ్లలో ఉన్న వారిని బలవంతపెట్టి వేయించడం పరిపాటి అవుతోంది.

అద్దె ఇళ్ల సమస్యకు పరిష్కారం చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టవలసి ఉంది. పరిస్థితులు కుదుటపడేంతవరకు ఇళ్లన్నిటిపై 'కంట్రోలు' విధించి ఇళ్ల యజమానులు అంత ఆరోగ్యకరమైనవి కాదు. ఎందుకంటే ఈ పద్ధతి క్రొత్తగా ఇళ్లు కట్టదలచుకున్న వారిని పూర్తిగా నిరుత్సాహపరుస్తుంది. అంతేకాక ఆశించిన లాభం రాకపోవడం వారి పెట్టుబడి కూడా వ్యర్థం అవుతుందన్న భావన వారికి ఏర్పడ వచ్చును. అయితే ఇళ్ల యజమానులు ఇళ్ల వ్యాపారంలో అక్రమ లాభార్జనచేయకుండా ఉండేలా ప్రభుత్వం జాగ్రత్తపడాలి. ఇంటి వైశాల్యాన్ని బట్టి, ఇంటికి గల నడుపాయాలను బట్టి, ఇల్లుగల ప్రాంతానికి గల ప్రాధాన్యాన్నిబట్టి ప్రభుత్వమే ఇళ్ల అద్దెలను నిర్ణయించవచ్చునన్నది మరొక సూచన. ఈసూచన ఆచరణలో ఎంతవరకు విజయవంతం కాగలదన్న అలోచించవలసిన విషయం కాగా, ఇళ్ల యజమానులకు ఆమోదకరం కాగలదా అన్నది అనుమానాస్పదం. నగరాలలోను, పట్టణాలలోను ప్రభుత్వమే విశాలమైన గృహాలను నిర్మించగలిగితే అద్దె ఇళ్ల సమస్యలు చాలవరకు సమసిపోవచ్చునన్నది ఇంకొక సూచన. ప్రస్తుత పరిస్థితులలో ఒక వేళ ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాలను చేపట్టినా, గృహనిర్మాణాలు పట్టణాలలోని ప్రధాన ప్రాంతాలలో జరిగే అవకాశం తక్కువ. అంటే పట్టణాల పొలిమేరలలో కట్టవలసి వస్తుంది. మరి ప్రజలు వీటిని ఎంతవరకు వినియోగించుకొంటారన్నది ఆలోచించవలసిన విషయమే అవుతుంది.

అద్దె ఇళ్లు అనగానే మనం అద్దెకు దిగేవారి సమస్యలనే ఆలోచిస్తాం. అయితే ఇంటి యజమానులు సైతం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారన్న నిజాన్ని కాదనలేము. ఉదా: ఇళ్లు ఖాళీ చేయించడంలోను, ఇళ్ల అద్దెలు రాబట్టుకొనడంలోను ప్రభుత్వం ఏ చర్యలు తీసికొన్నా, ఉభయుల స్థితిగతులను పరిగణనలోనికి తీసికొనవలసి ఉంటుంది. అప్పుడే నగరాలలో శాంతియుత జీవనానికి కొంత అవకాశ మేర్పడుతుంది.

-మహాభాష్యం న. శ్రీహరేష్



త్వరలో విడుదల కాబోయే చిత్రాలు

"గృహ ప్రవేశం"

రంగుల చిత్రం 'గృహప్రవేశం'లో శివాజీగణేశన్, శివకుమార్, కె. ఆర్. విజయ, ప్రభృతులు నటించారు. దర్శకత్వం—డి. యోగానంద్, మాటలు, పాటలు — రాజశ్రీ. కె. ఎస్. ఫిలింస్ పతాకం కింద ముస్తాబైన ఈ చిత్రం నిర్మాతలు శ్రీ హక్, శ్రీ అన్వర్దాన్. ఈ చిత్రం త్వరలో విడుదల కాబోతున్నది.

"మార్పు"

1975 లో 'తీర్పు' చిత్రాన్ని సమర్పించి ఆంధ్ర సేక్షకుల ఆదరాభిమానాలను చూరగొన్న రచయిత నిర్మాత శ్రీ యు. విశ్వేశ్వరరావు 1977 లో మార్పు చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం త్వరలో విడుదల కాబోతున్నది.

"దేవుడున్నాడు జాగ్రత్త"

మురళీకృష్ణ పతాకం కింద శ్రీ ఎం.కె. రాధా జంగిల్ చిత్రంగా 'దేవుడున్నాడు జాగ్రత్త'ను రూపొందించారు. రంగనాథ్, మచిత్ర ప్రధాన పాత్రలు. ఈ రంగుల చిత్రానికి దర్శకత్వం శ్రీ కె. ఎస్.ఆర్.దాసు. సంగీతం రమేష్ నాయుడు.

"అనుగ్రహం"

రవిరాజ్ ఇంటర్నేషనల్ పతాకం కింద శ్రీ కె. వెంకట్రామరెడ్డి నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం పేరును 'అనమాయ'ను 'అనుగ్రహం'గా మార్చి నట్లు విజయవాడలో దర్శకుడు శ్రీ శ్యామ్ బెనగల్ ఇటీవల ప్రకటించారు. వాణిశ్రీ. రావుగోపాలరావు, అనంతనాగ్, స్మితాపాటిల్ ప్రభృతులు నటించారు. సంభాషణలు, శ్రీ ఆరుద్ర సంగీతం — వసరాజ్ కాటియా, ఆంధ్రలో శ్రీ తారక రామావారి ద్వారా విడుదల కాబోతున్నది.

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

సుప్రసిద్ధ నిర్మాత శ్రీ కె. రాఘవ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ కింద నిర్మిస్తున్న అయిదవ చిత్రంలో సత్యనారాయణ, చంద్రమోహన్, విజయనిర్మల ప్రభృతులు నటిస్తున్నారు. దర్శకత్వం—శ్రీ కె. గుహనాథన్, మాటలు — శ్రీ జంధ్యాల పాటలు— శ్రీ కె. వి. నారాయణరెడ్డి. సంగీతం — రమేష్ నాయుడు.

— వి. యస్. అవధాని

అడవి ఏనుగు

(1 వ పేజీ తరువాయి)

ఆ బుక్కింగు దగ్గరకు వెళ్లాను! జవాబేలేదు.

'ఓ టిక్కెట్టివ్వండి!' అడిగాను.

'టిక్కెట్లు లేవండి! రిజర్వేషన్ కూపన్లకు టిక్కెట్లిస్తున్నాం!' అన్నాడా బుకింగ్ క్లర్క్.

అప్పుడు గుర్తొచ్చింది. అడ్వాన్సు బుకింగ్ రెండు రోజుల ముందే ఇస్తారని!

ఈ రోజు ఈ సినిమా చూసే ప్రసక్తిలేదు.

బుకింగులు తెరిచారు. నేను బయటకు వచ్చెయ్యడం మంచిదే అయ్యింది. లేకపోతే ఎర్రటోపీవాడి కర్ర నన్ను కూడా ముద్దెట్టుకునేది!

ఆడవాళ్లు చకచకా టిక్కెట్లు రీసేనుకుంటున్నారు! అడ్డం వచ్చిన వాళ్లని పక్కకి నెట్టేస్తున్నారు. పాపం పోలీసులు వాళ్లనేం చెయ్యలేక పోతున్నారు.

నా ముందు నుంచున్న వ్యాపారస్థుడు ఆ జన సముద్రంలో ఈది టిక్కెట్టు సంపాదించి బయటకొచ్చి విజయగర్వంతో మరో నవ్వుపారేశాడు. అతని షర్టిన్ చొక్కా నలిగి నజ్జు అయ్యింది! అయినా పట్టించుకున్నట్లు లేదు!

'సార్! ఓ పావలా తగ్గింది సార్ రెండుముప్పైకి! ఇవాళ ఎలాగైనా ఈ సినిమా చూడాలి, అంతకన్నా తక్కువ టిక్కెట్టు దొరికేట్టులేదు, వెయ్యిదాపాడో ఇరవై ఏళ్ల కుర్రాడు. అతని మొహంలో అడుక్కునే లక్షణాలు కనిపించలేదు. నీటుగా తలదువ్వుకున్నాడు. మంచి బట్టలేసుకున్నాడు. నే నెలాగూ సినిమా చూడటంలేదు. ఇతనికి పావలా ఇచ్చి సినిమా చూపించిన వాణ్ణవుతాను. పావలా సహాయం చేశాను.

అతను 'మక్రియా'అని హిందీలో అని వెళ్లిపోయాడు.

డబ్బులు చాలకపోతే అడుక్కునయినా సరే సినిమా చూసి తీరాలన్న మాట! ఏం లోకమో! ఏం సినిమాలో!

ఆ తరువాత తెలిసింది! అలా డబ్బులడిగి సినిమాలు చూడరని! అదోరకం సంపాదన అని!

'సార్! టిక్కెట్టు కావాలా!' చాలా మర్యాదగా అడిగాడు వల్లకళ్లద్దాలు పెట్టుకున్న ఓ మధ్యవయస్కుడు.

అదృష్టం అంటే వాది! క్యూలో మంచోకపోయినా టిక్కెట్టు తనంతటతాను వస్తు వెతుక్కుంటూ వచ్చింది!

'టూనైంటీ టిక్కెట్టుంటే ఇవ్వండి!' అన్నాను.

'టూనైంటీ వది రూపాయలు, థ్రిఫిస్టీ వదిహేను!' నవ్వాడతను. అతని గారవళ్ల, నన్ను వెక్కిరించాయి.

నా సంతోషం కొద్ది విమిషాలే నిలిచింది! అంటే ఇతను బ్లాకులో టిక్కెట్లు అమ్మే వాడన్నమాట! ఇదొక ఉద్యోగం! పొట్టకోసం కోటి విద్యలు! కొత్త సినిమా వస్తే వీళ్ళకు పోలీసులకూ అవినా భావ సంబంధం ఏర్పడుతుంది!

అక్కడ నాలాగే నుంచున్న మాటు వాలా వదిహేనిచ్చి టిక్కెట్టు కొనుక్కున్నాడు. అతను అంత డబ్బిచ్చి ఆ టిక్కెట్టు ఎందుకు కొన్నాడో తెలుసుకోవాలనిపించింది!

'సార్! బ్లాకులో టిక్కెట్టుకొని చూడాల్సిన అవసరం ఏముంది సార్? ఇవాళ దొరక్కపోతే రేపు దొరుకుతాయి కదా!''

'భలేవారే! ఈ సినిమాలో మా అభిమాన హీరో మొట్టమొదటిసారి ఏనుగెక్కాడు.' తనే ఏనుగెక్కినంత సంబరపడిపోతున్నాడా నూటు వాలా!

ఇంతలోనే ఎవరో అరిచారు.

'నా వర్సుపోయింది! పట్టుకోండి దొంగ పారిపోతున్నాడు!' ఓ వ్యక్తి అరుస్తూ బయటకు పరిగెత్తాడు! పోలీసులు పట్టించుకోలేదు.

ఇలాంటివి జరగటంలో చిత్రం ఏమీలేదు. పాపం వాళ్లకి కూడా ఇదే మంచి సమయం! నలుగురి జేబులూ నిండుగా ఉండేవి యీ రోజేమరి!

పోలు నిండింది! టిక్కెట్లు దొరికిన జనం సినిమా చూడాలన్న ఆతృతతో ముందుకెళుతున్నారు. దొరకని వాళ్లు నీరుగారిన ముఖాలతో ముందు వెనకలు చూస్తూ బయటకి పోతున్నారు!

ఇంట్లో మనుషుల్ని ఆఫీసులకు పంపించి, పిల్లలను బడికితోలి తిరిగొస్తే పక్కింటి పిన్నిగారితోనో ఎదురింటి వదినగారితోనో కొత్త సినిమా చూడటానికి మొదటి రోజే వచ్చిన తెలుగు ఆడవడచులు!

కాలేజీలు ఎప్పుడూ ఉండేవే! ఈ రోజు వచ్చిన సినిమా రేపు ఉంటుందో! ఉండదో! కాబట్టి ఈ రోజే చూసెయ్యాలి! అనుకుని క్లాసులు ఎగ్గొట్టి సినిమాకొచ్చిన విద్యార్థులు!

పందెం కాసి ఓడిపోతానేమోనని బ్లాకులో టిక్కెట్టు కొని సినిమా చూసే పెద్దమనుషులు!

ఇంకా అన్నిరకాల వారూ మొదటి రోజు సినిమా చూసెయ్యాలనుకునే వారే!

వెనుకటికెవరో రాజుగారికి అందరూ పాలు తెస్తారుకదా! మనం నీళ్లు తీసుకెళితేఫరవాలేదనుకున్నారుట! కాని అందరూ అలాగే అనుకునేసరికి రాజుగారికి పాలురాలేదు. అన్నీ నీళ్లే వచ్చినాయి!

నేనూ అలాగేమార్నింగ్‌షోకి ఎవ్వరూ రారుకదా ఈ మహా పట్టణంలో మామూలు రోజుల్లో హాయిగా సినిమా మూడు గంటలు కాలక్షేపం చేద్దామనుకొని వెళ్లేసరికి నేననుకున్నట్లే చాలా మంది అనుకుని వచ్చారని తెలిసింది.

ఆ రోజు! మరింకెప్పుడూ మొదటి రోజు సినిమాకి రాకూడదనుకున్నాను.

పత్రికా విలేఖరి నైతరువాత ప్రతి కొత్త సినిమా మొదటి రోజే మొదటి ఆట చూడాల్సొస్తోంది! అందుకనే రాయగలిగానేమో ఇదంతా!

తన్నవారిలులో మోహన్‌బాబు, జయమాలిని

★ఈ వారం సినిమా రంగం★

తారక ప్రభు ప్రొడక్షన్స్ : ''మరో కురుక్షేత్రం'' రచయిత, దర్శక నిర్మాత దాసరి నారాయణరావు. ఈ వర్ణ చిత్రంలో ఏడుగురు కథానాయికలు, ఏడుగురు కథా నాయకులు ఉంటారు. సంపూర్ణ వినోదాత్మక చిత్రం.

శ్రీ సత్యం ఎంటర్ ప్రైజెస్ : తనను తాను తెలుసుకున్న వ్యక్తే తన కుటుంబానికీ, తన చుట్టూ ఉన్న సమాజానికీ, తన మాతృభూమికీ ఉపయోగపడే మంచి పౌరుడు కాగలడు. 'ఆగు! ఆలోచించు!' అనే హెచ్చరికను ఈనాటి యువతరానికి మేలుకొలుపుగా అందించే ''ఖైదీ నెం. 77'' చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం : డి. హనుమాన్ ప్రసాద్, నటవర్గం : మురళీమోహన్, నరసింహరాజు, ఈశ్వరరావు, గిరిబాబు, పారధి, కొమ్మినేని శేషగిరిరావు. వంకాయల సత్యనారాయణ, దీప, రోజారమణి, జయమాలిని. మాటలు: జంధ్యాల, గీతాలు: ఆరుద్ర, వేటూరి. సంగీతం: సత్యం, ఛాయ : కె.ఎస్. మణి, నృత్యాలు : రాజు—శేషు, కూర్పు: బాలు. సహకార దర్శకుడు: కొమ్మినేని. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.కె. ప్రసాద్. నిర్మాత జి. సత్యనారాయణ.

పద్మాలయా పిక్చర్స్ : పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో జి. హనుమంతరావు నిర్మించే ''పట్నవాసం'' వర్ణచిత్రంలో కృష్ణ, విజయనిర్మల, సత్యనారాయణ వగైరా తారాగణం. కథ, మాటలు: రాజశ్రీ, గీతాలు : రాజశ్రీ, మహారథి, కొసరాజు. సంగీతం రామపులు, ఛాయ : పుష్పాల గోపాలకృష్ణ. శిల్పం : కె. రామలింగం. కూర్పు : కోటగిరి గోపాలరావు.

చిత్రకల్పన ఫిలిమ్స్ : బాపు దర్శకత్వంలో "గోరంత దీపం" వర్ణ చిత్రం సెప్టెంబర్ 15న ప్రారంభం. నవంబర్ మాసాంతానికి పూర్తవుతుంది. వాణిశ్రీ, శ్రీధర్, రావుగోపాలరావు, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, ముక్కామల, సాక్షిరంగారావు, సూర్యకాంతం, హలం, గౌరవ తారాగణంలో కాంతారావు, జి. వరలక్ష్మి ఉన్నారు. కథ : నేరేళ్ళ రామలక్ష్మి. మాటలు : ముళ్ళపూడి. సంగీతం : మహాదేవన్. ఛాయ : ఇషాన్. ఆర్య. కూర్పు: ఎం. రామచంద్రయ్య.

-జి. వి. జి.

కోర్టులో-బన్సీలాల్

(6 వ పేజీ తరువాయి)

ఎలా విచారిస్తాడు? వీలులేదని మొదలు పెట్టాడు, శ్రీ భరద్వాజ. అదేమీ లేదని అయినా మీరెందుకు ఉద్రేకపడతారని ప్రశ్నించాడు, న్యాయమూర్తి. శ్రీ బన్సీలాల్‌మరోసారి మేజిస్ట్రేటు ముందున్న బల్లగుద్ది—ఇతడు మాజిస్ట్రేటుకాదు. ఇతడొక కుట్రదారు. ఉదయం 7 గంటలనుండికుట్ర చేస్తున్నాడు. నీ వేమి మాజిస్ట్రేటు వయ్యా?'' అని కేకవేశాడు. మేజిస్ట్రేటు ఏదో చెప్పబోతుండగా శ్రీ బన్సీలాల్ ''నీవు దోషివి కుట్రదారువి నేరస్థుడివి. నా ప్రకటన తీసుకో!'' అని అరిచాడు.

నేనొక పాత రోగిని గుండె జబ్బు ఉబ్బసం రోగిని—న్యాయమూర్తి వ్రాసుకొన్నాడు. ''రక్తపోటురోగిని కూడా'' వయస్సెంతఅవడిగాడు న్యాయమూర్తి. ఏమిటి?'' అని శ్రీ బన్సీ. మరోసారి అడిగాడు, న్యాయమూర్తి. 'ఏభై ఏళ్లు యిప్పుడు నా మరణ వాంగ్మూలం తీసుకో. ఒకవేళ నేను కన్నుమూస్తే నేనొక దీర్ఘ వ్యాధిగ్రస్తుణ్ణి ఏమి వ్రాశావ్ ఒకసారి చదువు'' అని చెప్పాడు శ్రీ బన్సీలాల్.

(ఇంకావుంది)

-యలమంచిలి శివాజీ

రంజాన్ పండుగ

(8వ పేజీ తరువాయి)

దాదాపు అన్ని అవయవాలకు శ్రమ ఉంటుంది గనుక ఆరోగ్యాభివృద్ధికి కూడా సమాజ ఉపకరిస్తుంది. ప్రార్థనల అనంతరం ఇమామ్ పండుగ ప్రాముఖ్యాన్ని వివరిస్తారు. ఆ సీమ్మట అచ్చటకు వచ్చిన వారంతా ఒక్కొక్కరుగా ఇమామ్‌ను కౌగలించుకొంటూ 'ఈద్‌ముబారక్ హో' (పండుగ శుభాభినందన)అంటూ పరస్పరం అభినందించుకొంటారు. ఆ రోజు రాత్రి మిత్రులు, బంధువులు కలసి షడ్రసోపేతమైన విందారగిస్తారు. ఈ విందులో ముస్లింల స్నేహితులైన ఇతర మతస్తులు కూడా పాల్గొనడం గమనించదగ్గ ముఖ్య విషయం.

—మేక్ మస్తాన్

అష్టమ స్కంధం 260



ఆయా విపిన వనాలలో కన్నుల పండువులయిన పూగుత్తులతో కలకలలాడుతున్న పొదరిళ్లు, రాజహంసల క్రేంకారాలతో మారుమోగుతున్నసరోవరాలు సుందరీమణుల సరసన సల్లాపాలతో మనోజ్ఞములయిన బంగారు వేదికలు అడుగడుగునా అలరారుతున్నవి. ఆ లోకాలలో నాగేంద్రుల పడగల వజ్రమాణిక్యాల తళతళలతో చిమ్మచీకటులన్ని నిశ్శేషంగా తొలగిపోతున్నవి. ఆయా లోకాలలో నివసిస్తున్న వారు మృష్టాన్న భోజనాలతో దివ్యమములయిన ఔషధాల. రసాయనాల సేవనంతో నిత్యము ఆరోగ్యవంతులయి ఆధి వ్యాధులులేగాని, ముదిమిగాని, వివర్ణత్వంగాని చెమట, శరీరమాలిన్యము మొదలయిన వాని దుర్గంధాలుగాని ఏ మాత్రము లేక సదా ఆనందిస్తున్నారు. అంతేకాదు శ్రీహరి చక్రాయుధంవల్లనే గాని ఆయా లోకాలలో మృత్యువన్న మాటే ఎన్నడు వినబడదు. ఆ ఏడు లోకాలలోను అతలం మిక్కిలి ప్రశస్తమయినది. ఈ ఏడు లోకాలు ఒకదానిలో వేరొకటి వెనుక వివరాలవలె ఏర్పడి ఉన్నవి.

అతల వర్ణన

ఈ అతలంలోమయుని కుమారుడు బలుడెల్లప్పుడు నివసిస్తున్నాడు. అతడు తొమ్మిది పటుల మీద అరువిధ మాయలు కల్పించిన మహనీయ వేత్త. ఈ బలుని ఆవులింతలవల్ల త్రిలోక మోహనులయిన కవ్యకామణులెందరో సముద్భవించారు. ఈ నుందరీలలామ లొక్కొక్కరు స్వేచ్ఛా విహారిణులయి, కామితులయి క్రీగంటి చూపులతో హావభావ విలాసాదులతో బిగికౌగిలింతలతో చిత్ర విచిత్ర రతి బంధాదులతో అతలవాసులతో అనగి పెనగి ఆనందిస్తున్నారు.

బలుడు వది వేల కొమ్ముటేనుగుల నొక్కమారుగా ఎదిరించి ఓడించగల అతిలోక బలశాలి. అందువల్ల అతడు అనుక్షణము ''నేనే పరమేశ్వరుడ''నన్న దురహంకారంతో విర్రవీగుతున్నాడు! ఇది అతలలోక విశేషము.

వితల సుతలాల విశిష్టత

నారద మునీంద్రా నీకింక వితల సుతలాల విశేషాలనుగ్రహిస్తున్నాను. అవహిత మనస్కుడవయి ఆలకింతువుగాక, ఆ వితలాని కధీశ్వరుడు హాటకేశ్వరుడు. లోకోత్తరపూరుషుడారడు. బ్రహ్మణ్యులయిన సదస్యులచే సతీమణిచే పరివేష్టితుడయి ప్రజాపతి లోకసృష్టి వేవిధాలుగా పెంపొందిస్తున్నాడు.

ఆ పుణ్య పురాణ దంపతుల వీర్య ప్రాభవంవల్ల హాటకి అన్న ఒక తరం గతీమతల్లి ప్రాదుర్భవించినది. దాని కిరువైపులగల తీరాల నుండి హాటకి అన్న పైడి ప్రాదుర్భవిస్తున్నది. దైత్య దానవులకుటుంబినులా బసువరంనుండి రూపొందించిన నగలెల్లవేళల ధరిస్తూ ధన్యులమయినామని ఉప్పొంగిపోతున్నారు.

ఆ వితలానికి దిగువ ప్రదేశంలో సుతలం విరాజిల్లుతున్నది. అచ్చట పునీతమూర్తి బలిచక్రవర్తి తన నెల వేర్పరుచుకున్నాడు. కేవలము సుర పతి ఆ దేవేంద్రుని అభీష్టం నెరవేర్చగోరి శ్రీ మహావిష్ణువు ఆ బలిని వంచించి త్రిలోకాధిపత్యం నుండి తొలగించి సుతల నివాసం కల్పించాడు. అయినా అప్పటి నుండి ఆ చక్రవర్తి శతలోక మెన్నడూ విడనాడలేదు. అయితే ఆ మహానీయుని కిచ్చట ఆ శచీపతికయినా లేని భాగ్య భోగాలెన్నెన్నో సమకూరుతున్నవి. వామనమూర్తి అయిన ఆ శ్రీహరికి లోకాలు మూడుధారా పూర్వకంగా దానం చేసినందువల్లనే ఆ వదాన్యుని కింతటి సిరి సంప్రాప్తించినదని వేత్తలు కొందరు వివరిస్తున్నారు కాని అది సరికాదు! పరమ భక్త శిఖామణి ఆ బలి భగవదారాధనమే పరమైశ్వర్యమని అదిలేని త్రిలోకాధిపత్యం తృణప్రాయమని భావిస్తున్నాడు. ఇందువల్లనే తనలో తాను ఎల్లప్పుడు ఈ తీరులో ఆనందిస్తున్నాడు.

'మహానుభావుడా పరమేశ్వరుని నామధేయ మొక్కమారయినా స్మరించినంతలోనే మానవుడు సమస్త ఘోర పాతిత్యాల నుండి విముక్తుడయి క్షణంలో తరిస్తున్నాడు. అంతేకాదు. యతీశ్వరు లెందరో ఆ లోకాధిపతి అనుగ్రహ భాగ్యం తక్క వేరొకటి అక్కరలేదని భావించి సాంఖ్యయోగ మార్గాలనుసరిస్తున్నారు. అట్టి కృపామూర్తి వాకి సుతలాధిపత్యంతో బాటు తనపై అచంచల భక్తి ప్రసాదించెను గదా! దాని ముందు ఈ పిరి సంపద లెంతటివి! ఇవి తృణప్రాయాలే కానివీ మీదనా నేమాత్రము ఆదరణ లేను! ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో సరిపోల్చినప్పుడివెట్టి గుడ్డిగవ్వలేగదా!

అయ్యో! ఆదివిజాధిపతి వాని మంత్రి బృహస్పతి వట్టి మూర్ఖాగ్రేసరులు! కాకపోయిన ఎడల ఆ దేవేంద్రుడు ఆ పరమేశ్వరుని అనుగ్రహభాగ్యం సంప్రాప్తించి నా త్రిలోకాధిపత్యం ప్రసాదించవలసినదని అర్థించగలడా! సంసారమన్న గాఢాంధకారం నిర్మూలిమ్తన్న ఆశ్రితుపతి మీదిభక్తికన్న వేరొక మహాభాగ్యమేమి ఉన్నది అయ్యో దైశ్వర్యం శాశ్వతంగా నిలిచిపోగలదా మా తాత ప్రహ్లాదుడు ఆ భగవానుని అనుగ్రహ భాగ్యం సంపాదించుకున్న పిదప ఇంకేది అర్థించక ప్రగాఢ భక్తి మాత్రమే ప్రసాదించవలసినదని ఆ నృసింహమూర్తిని ప్రతిమాలుకున్నాడు. అంతేకాదు. తుట్టతుదకు తన తండ్రి హిరణ్యకశిపుని దైశ్వర్యమయినా అశించక దానిని వట్టి గడ్డి పోచవలె అధఃకరించాడు! ఆహా! ఆ మహామహునితో నేను ఒకింతకయినా సరిపోలగలనా?

ఆ ప్రకారంగా ఆ బలిచక్రవర్తి సదా దైవధ్యాన తత్పరుడయి అచ్చట తన కాలం వెళ్లబుచ్చుకుంటున్నాడు. అంతేకాదు! ఆతని ప్రపూర్ణ భక్తి పాశబద్ధుడయి ఆ శ్రీమన్నారాయణుడే ఆ బలిచక్రవర్తికి ద్వారపాలకుడయినాడు! ఆతనిని గూర్చిన నీకింకొక్క ముఖ్య విషయం వినిపిస్తున్నాను. పూర్వ మొకప్పుడు ఆ రావణాసురుడు ముల్లోకాలు నిర్జించవలెనని సంకల్పించి దుర్వార గర్వంతో ఆ సుతలంలో ప్రవేశించి ఆ బలిని తనతో పోరాడవలసినదని హెచ్చరించాడు. అయితే ఆ మహా భక్త శిఖామణి ఆ పాపిని తన ఎడమకాలి గోటితో తన్ని పదివేల యోజనాల దూరం వరకు విసిరివేశాడు! ఆ లంకాధిపతి అచ్చట బోరగిలబడి రక్తం కక్కుకుని ఎట్టకేలకు అతి కష్టం మీద తన ప్రాణం దక్కించుకున్నాడు. ఆ బలి అంతటి మహనీయుడు అతడు ఇప్పటికీ భగవదనుగ్రహంవల్ల ఆ సుతలంలో సుఖంగా తన మనుగడ వెళ్లబుచ్చుకుంటున్నాడు.

(సశేషం)



పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మెస్సర్స్ లలితా శివజ్యోతిఫిలింస్‌కు ఈ క్రింది సంతకపుదారుడు ఏకైక స్వంతదారుడై యున్నారు. మరియు **లవకుశ** తెలుగు టాకీ కలరుచిత్రానికి ఏకైక సంపూర్ణ హక్కుదారుడై యున్నారు. శ్రీ ఎం.వి. విశ్వనాథన్‌కు పై చిత్రముపై ఎలాంటి హక్కు లేదు. లలితాశివజ్యోతిఫిలింస్ భాగస్వామ్య సంస్థ కాదు మరియు ఎం.వి.విశ్వనాథన్ ఈ క్రింది సంతకపుదారునితో బాటు సమానంగా వాటా, సమానవాటాకలిగియుండలేదు. బి. కోటిరావు, మేనేజింగ్ పార్టనర్, రత్ బ్రదర్స్, సంధ్యాలవారుపై చిత్రముపై తేది 27—8—1977 ఆంధ్రపత్రికలో ప్రకటించిన పబ్లిక్‌నోటీసు ద్వారా పై చిత్రముపై త్యుడు క్లెయిములు పొందినట్లుగా చేసిన ప్రకటన పై చిత్రముపై క్రింది సంతకపుదారుని హక్కులకు భంగము కలిగించును. బి. కోటిరావు, మేనేజింగ్‌పార్టనర్, రత్ బ్రదర్స్ మరియు — లేక ఎం.వి.విశ్వనాథన్‌గాని పై చిత్రము విషయములో ఈ క్రింది సంతకపుదారునికి గల హక్కులను భంగపర్చ ప్రయత్నమేగాని చేసిన యెడల అది వారి స్వంతబాధ్యతపైనే యని గమనించగలరు.

ఎ. శంకరరెడ్డి,
సోల్ ప్రొప్రయిటర్,
లలితా శివజ్యోతి ఫిలింస్
19. ఈస్ట్‌రోడ్, వెస్ట్ సి.ఐ.టి.నగర్,
మద్రాసు— 600035.

నోటీసు

14—8—77 తేది ఆంధ్రపత్రికలో శ్రీ ఎం.వి.విశ్వనాథన్ జారీచేసిన ప్రకటన తప్పుడు ఆలోచనలతో మా, విషయాన్ని గందరగోళ పరుచుటకును, ఈ క్రింది సంతకపుదారు మండి డబ్బు రాబట్టుటకొనుటకు బ్లాక్‌మెయిల్ చేసే దురుద్దేశపూర్వకమైన ఆలోచనలు గలగియున్నవని యిందుమూలముగా ఇందుకు సంబంధించిన వారికి అందరికీతెలియజేస్తున్నాను, ఎదరు ఎం.వి.విశ్వనాథన్‌కు **లవకుశ** [తెలుగు, మరియు తమిళం] కలరుచిత్రం పై ఎట్టి హక్కు లేదు. ఈక్రింది సంతకపుదారు మాత్రమే సదరు చిత్రముపై ఏకైక సంపూర్ణ హక్కుదారుడై యున్నారు. ఈ చిత్రం లలితా శివజ్యోతిఫిలింస్‌కు చెందిన సంపూర్ణఆస్తులై యున్నవి. కావున సదరు చిత్రముపై హక్కుల విషయములో శ్రీ ఎం.వి.విశ్వనాథన్‌తో ఎవరైనా వ్యవహారము జరిపినచో అది అతని బాధ్యతయేయనియు, ఎదరు ఎం.వి.విశ్వనాథన్ భాగస్వాముడుగా గాని లేక ఈ క్రింది సంతకపుదారునితోబాటు సమానవాటాదారుడుగా గాని కాదనిన్ని లలిత శివజ్యోతి ఫిలింస్ భాగస్వామ్య సంస్థకాదని తెలియజేయడమైనది.

ఎ. శంకరరెడ్డి,
సోల్ ప్రొప్రయిటరు,
లలితా శివజ్యోతి ఫిలింస్
19. ఈస్ట్‌రోడ్, వెస్ట్ సి.ఐ.టి.నగర్, మద్రాసు—35.





ఆంధ్రపత్రిక వారపత్రిక చదవండి!

రేడియో రిపేరింగ్

డా॥ ఎ॥ శి॥ క్రాప్ కిట్
(స్పెషలిస్ట్స్ సినిమా యాంప్లిఫయర్స్)
రేడియోలు, ట్రాన్సిస్టర్లు, టేప్‌రికార్డర్లు, యాంప్లిఫయర్లు, మరియు స్టీరియోస్పీకర్లు 24గంటలలో గ్యారంటీగా రిపేరింగు చేయబడును. దుష్కర్మ యజ్ఞమిది, ఏ పోదాబాక్సీహనెట్ ఏలూరు రోడ్, విజయవాడ—520 002.

నేడే విడుదల!
మధ్యాహ్నం ఆటలు మాత్రమే
విజయవాడ: అప్సర (ఆ)లో
ప్రతిరోజు 11-30 గంటలకు
ఆదివారం 12 గంటలకు
సిల్వర్ జుబ్లీ హిట్!
బి.ఆర్. ఫిలింస్ వారి
చాటేసిన బాత్
కథ, మాటలు, పాటలు, దర్శకత్వం: బి.ఆర్. చిత్రపు, వెంకట్రాజు

మీరు కనే స్వప్నాలకు కలలకు మరపురాని రంగులలో మీకు కావలసిన అమెరికన్ జాకెట్ పాంట్, చొక్కా, చుండీలు, ప్రింటెడ్ తర్కండి శేవ్రీ
హాట్ సేల్ ధరలకు
సరికొత్త రకముల తీపులు అభరణము
PHONE: SHOP 76912 RES: 61617
శ్రీ సిలోన్ సూపర్ షో రూమ్
ఆర్టీసీ బస్టాండ్ రోడ్ * విజయవాడ-2.

పిల్లల పిల్లలకు పిల్లలకు పిల్లలకు పిల్లలకు

హాస్య ప్రయోగం, అంగము చిన్నదై అనవర కొలమందు అసంతృప్తి, నుర్క నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. పరిణతిజెయు (బుద్ధి), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.
డా॥ దేవర, పోస్ట్ 551
మార్కెట్ సెంటర్ వర్క్ తిరుపతి
అంబా: 9-డి, జనరల్ పోస్టాఫీసు మద్రాసు-17.

వికారం కలిగే చిన్నత్తువ, నియ్యాహామునకు మీకెలబింత?
శక్తినిచ్చే కల్పనా గ్లూకోజ్-డి
ఉంచండి మీచెంత!
కల్పనా ప్రొడక్ట్స్ సోలకొల్లు
GLUCOSE-D
DIATRO VITA
Kalpana
CONTENTS
Dextrose Monohydrate
Calcium Phosphate
Calcium Glycerophosphate
Fortifies with Vitamin B 1

పటమటి ... దుర్గామహల్‌లో
6 వ వారం
వాగ్దేయమ్మా! తలవెలిసిన వలపలనవ్వవి ఆడవల్లిమీద బుద్ధిపుట్టగాలేని కండుబున్న వయసుపుల్లని నాకు ఆడవల్లిమీద మనసవదేమరి!
జాతీయస్థాయిలో పాంతీయ భాషా చిత్రంగా అవార్డు గెలుచుకున్న ఉత్తమ కథాచిత్రం!
ఆర్టీ ఎంటర్ ప్రైజెస్
ఊయమ్మడి బతుకులు
కలర్
స్క్రీన్ ప్లే దర్శకత్వం: బి.యస్.నారాయణ
నిర్మాతలు: జి.కె.శర్మ, జె.వెంకటేశ్వర్, కె.విఠలం, యం.సురనాథం
లక్ష్మీ ఫిలింస్